


THE HONEST TELUGU DAILY

శనివారం 04-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :156 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల




# హర్మూజ్ జలసంధి సంక్షోభం

**- నావికులను కోల్పోయిన ఏకైక దేశం భారత్ హర్మూజ్ జలసంధి పునరుద్ధరణపై 60కిపైగా దేశాల సమావేశంలో భారత్ కీలక పాత్ర - ముగ్గురు భారతీయ నావికుల మృతి, ఒకరికి గాయాలు ఇంధన భద్రతపై ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరిక**



పశ్చిమాసియా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతున్న వేళ, ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి పరిస్థితిపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ జలసంధిలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు భారతీయ నావికులే ప్రాణాలు కోల్పోవడం గమనార్హమని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో జలసంధిని తిరిగి తెరవాల్సిన అవసరాన్ని భారత్ బలంగా నొక్కి చెప్పింది.

## మరో అమెరికా ఎఫ్-35ను కూల్చేశాం



- పైలట్ బతకడం కష్టమేనని ప్రకటించిన ఇరాన్ - సరికొత్త గగనతల రక్షణ వ్యవస్థతో దాడి - దాడి జరగగానే విమానంలో భారీ పేలుడు

### అస్సాం స్థానిక ముస్లింలకు

## మేం వ్యతిరేకం కాదు

### చొరబాటుదార్లను వద్దంటున్నాం : అమిత్ షా



అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అస్సాంలో అక్రమ చొరబాట్లను ప్రోత్సహించాయని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. అస్సాం స్థానిక ముస్లింలకు భాజపా వ్యతిరేకం కాదన్నారు. తాము వ్యతిరేకిస్తోంది చొరబాటుదార్లను మాత్రమేనని పేర్కొన్నారు. అస్సాం గణపరిషత్ (ఏజీపీ)కు చెందిన కేశబ్ మహంతా తరఫున గురువారం కాలియా బోర్ లో నిర్వహించిన ఎన్నికల సభలో అమిత్ షా ప్రసంగించారు.

### టెక్స్టైల్ కేవలం పరిశ్రమ కాదు..

# జీవనాధారం

**- ఒక కొత్త భవిష్యత్తును నిర్మిద్దాం రండి - పెట్టుబడిదారులకు నా పిలుపు ఇదే హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్టైల్స్ - కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



టెక్స్టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టెక్స్టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారమని చెప్పారు. శుక్రవారం నాడు హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్టైల్స్ కాన్ఫరెన్స్లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్టైల్స్ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్టైల్ ఉందన్నారు.



**ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహం ప్రతిష్ఠించాలి: బండారు దత్తాత్రేయ**

# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు

**- ముగ్గురు ఔట్, ఐదుగురు ఇన్ అవుట్ ఎవరు? ఇన్ ఎవరు?**

**- సర్వత్రా చర్చనీయాంశం**



కాంగ్రెస్ వర్గాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం దాదాపు ఫిక్స్ అయింది. ఏఐసీసీ వర్గాల సమాచారం ప్రకారం ఈ నెల సెకండ్ వీక్ లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ ఉండనున్నది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఇటీవల జరిగిన ఆదివాసీ, గిరిజన అంశాలపై సమావేశం సందర్భంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై స్వయంగా రాహుల్గాంధీ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న ముగ్గురికి ఉద్వాసన పలకొచ్చని, కొత్తగా ఐదుగురిని చేర్చుకునే అవకాశముందని ఆ వర్గాల సమాచారం.

## తెలంగాణలో ఏం చేశారని.. కేరళలో రేవంత్ ప్రచారం



హైదరాబాద్: కేరళ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం చేశారని, కేరళలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీలకు మేం అన్యాయం చేశామని అంటున్నారు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసగించింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు కేరళలో గొప్పలు పలుకుతున్న రేవంత్.. భవిష్యత్‌లో తెలంగాణలోనూ అదే తరహా మాటలు చెప్పే ప్రమాదముందని అన్నారు.

## వాళ్ల ఓట్లు కావాలి గానీ.. సంక్షేమం పట్టించుకోరా?



ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని తిమ్మారెడ్డి పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

## అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం



అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు.

# కొట్లాపూర్ శివారులో ప్రభుత్వ భూమిపై అక్రమ రహదారి..? గ్రామస్తుల ఆగ్రహ

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతభ్బహీపేట శివారు పరిధిలోని సర్వే నంబర్ 16లో ఉన్న సుమారు 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిపై వివాదం నెలకొంది. ఈ భూమిని గతంలో డా. కృష్ణయ్య కొనుగోలు చేసి మామిడి తోటగా అభివృద్ధి చేసినట్లు సమాచారం. ఆయన మరణం అనంతరం రెవెన్యూ అధికారులు భూమిని ఖరీజ్ ఖాతాలో నమోదు చేసి ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు.అయితే, రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ భూమిని వెనుక భాగంలో ఉన్న కొట్లాపూర్ శివారు పరిశ్రమ స్థలానికి వెళ్లే మార్గంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుకు భూమి చదును చేసే క్రమంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే మామిడి తోటను తొలగించి రహదారి ఏర్పాటుచేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒక మండలానికి చెందిన భూమి అవసరాల కోసం మరో



మండలంలోని ప్రభుత్వ భూమిని వినియోగించడం చట్టబద్ధమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ చర్యపై తక్షణమే విచారణ జరిపి అక్రమంగా ఏర్పాటు చేసిన రహదారిని నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల ఆందోళనతో ఈ వ్యవహారం మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- పేదోడి కల నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..
- హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు...



చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు మద్రి సురేష్ ఇల్లు పూర్తి అయి ఈ రోజున శుక్రవారం గృహప్రవేశం లో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని అన్నారు..ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు,టిపిసిసి మెంబర్ రంజిత్ రెడ్డి,పడిదల నవీన్ రావు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బండి రమేష్,కేతిడి రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్,జల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్,కుర్ర వెంకటేశ్వర్లు, బదావత్ రాజు, కొర్ర శివ,జరుపుల ప్రవీణ్,కాట శ్రీనివాస్,బిట్ల శ్రీనివాస్,బోడ కిషన్,వీరస్వామి, అంబాల శ్రీనివాస్,ఇరుకల శ్రీనివాస్,అంబాల రవి,జక్క రవి, కొంకల వీరభద్ర స్వామి,చీకటి రాజశేఖర్,పులి వీరస్వామి,కేతిడి రాంరెడ్డి,వల్లజి మహేందర్,మెండే విజేందర్,రాధారాపు కృష్ణ, నాంపల్లి రవీందర్,జరుపుల స్వామి,బాబు పాషా,యాకుబ్ పాషా,శర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధానునికి మరణం లేదు ఖానాపూర్ సంఘ కాపరి శేఖర్ పాస్టర్



సంగారెడ్డి జిల్లా ఖానాపూర్ గ్రామం కోహిర్ మండల్ పునరుద్ధానుడు ఏసుక్రీస్తు తనను తాను తగ్గించుకొని మానవ పాపాల నిమిత్తం నిర్దోషి అయిన ఏసుక్రీస్తు దూషిగా నిర్ధారించారు ఈ మనుషుల పాపాలను భుజాల పైన మూసుకొని కొరడా దెబ్బలు కొట్టించుకుని మేకులు వేయించుకున్నాడు అని ఖానాపూర్ పాస్టర్ శేఖర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చిందించిన రక్తం వలన విముక్తి మానవాళికి పునరుద్ధానుడు ఏసుక్రీస్తు మన పాప దోషాలను బట్టి అతడు గాయపరచబడును మన దోషములను బట్టి నలగగొట్టబడెను మన సమానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది అని ఖానాపూర్ పాస్టర్ శేఖర్ అన్నారు లేఖనాల ప్రకారం బోధించడం జరిగింది బైబిల్లో లెక్కించిన ప్రతి ఒక్కటి ప్రతి ఒక్కరూ అనుసరించి నేర్చుకోవాలని అన్నారు ఏసుక్రీస్తు మరణ దినాన్ని కూడా గుడ్ ఫ్రైడే గా పిలవడం అనేది ఒక అద్భుతం అని ప్రపంచ దేశాలు సైతం ఏసుక్రీస్తును మరణాన్ని గెలిచిన ఏసుక్రీస్తు సజీవుడు జీవముగల దేవుడు అని బోధకుడు బోధించాడు గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖానాపూర్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యన పాల్పంచుకుని గుడ్ ఫ్రైడే పర్వదినాను ముగించుకున్నారు

# ఖాదర్ పేటలో నూతన వధూవరులను ఆశీర్వదించిన, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెవ్వ రజిత -రవి యాదవ్ ప్రథమ పుత్రిక వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, నాయకులు కూస రవికుమార్, పెంతల బుచ్చిరెడ్డి చింతం మహేందర్, కూస కుమారస్వామి,వడ్డే శంకర్, ఎరుకల రాజకుమార్, కూస రాజు, మండల పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అత్యవసరంగా రక్తదానం చేసిన భూపాల్ రెడ్డి..



కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుప్రియల్ గ్రామానికి చెందిన సుశీల అనే పేషంట్ కి తన అనారోగ్యం నిమిత్తం అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పేషంట్ కుటుంబసభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించిన లింగాపూర్ గ్రామానికి చెందిన భూపాల్ రెడ్డి ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ. రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుంది కానీ, రక్తం అందక పోయిన ప్రాణం తిరిగి రాదు.మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన భూపాల్ రెడ్డి కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు ధన్యవాదాలు తెలిపారు.

# నిత్య సహాయ మాత పుణ్య క్షేత్రం జగన్నాధపురం గ్రామం నందు యేసు క్రీస్తు సిలువ యాత్ర



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజవర్గం వీరులపాడు మండలం జగన్నాధపురం గ్రామంలో 10 గంటలకు నిత్య సహాయ మాత దేవాలయం నందు సిలువ మార్గం యాత్రలొ గ్రామ ప్రజలు పాల్గొన్నారు రెవ ఫాదర్ మెలుగుమాటి సుగుణరావు ఆధ్వర్యంలో సిలువ యాత్ర చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో విశ్వాసులందరూ ప్రతి ఒక్క గ్రామం నుంచి భారీ సంఖ్యలోపాల్గొనడం జరిగింది యేసు క్రీస్తు ప్రభువు మన పాపాల కోసం సిలువపై తన ప్రాణాన్ని అర్పించాడు లోకమునకు దేవుడు అంత ప్రేమ చూపెను గనుక తన ఏకైక కుమారుని ఇచ్చెను చివరగా నిత్య సహాయమాత పుణ్య క్షేత్రం నందు విశ్వాసులు అందరికీ గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేయటం జరిగింది

# జేత్వాన్ బుద్ధ విహార్ లో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం చత్రపతి శివాజీ మహారాజ్ గారి 346వని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం త్రి సరణ్ పంచశీల వందన ఆలపించారు.ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా చత్రపతి కొనసాగించిన పరిపాలన, బ్రిటిష్ వారి నుండి భారతేశానికి పట్టిన బానిస సంఖ్యల విముక్తి కోసం చత్రపతి శివాజీ మహారాజ్ పోరాడిన పోరాటాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, భారతీయ బౌద్ధ మహా సభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, దుర్గం దొందుజి శ్యామ్ రావు, కార్యదర్శి ప్రతాప్ రాంటేంకే, మొట మహర్లు శ్యామ్ రావు లహుకి దుర్గే, రాజేశ్వర్ ఉప్రె,బౌద్ధ ఉపాసకులు పాండుజి,నాయకులు బలవంత,ప్రకాష్,సమత సైనిక దళ్ యువకులు స్వాగత్,ప్రశాంత్, తిరుపతి,సురేష్, ప్రవీణ్,పలక్రావు, ప్రసాద్ వేకటి లు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహణ..



ఐ.డి.ఓ.సి.కామాహరెడ్డి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి.) మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితురాలికి చేయూత.



చెన్నారావుపేట గ్రామంలో ఇటీవల కాలంలో కోరే రజిత తన భర్త శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గడ్డి మందు తాగి చనిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు 2006 - 2007 పదవ తరగతి చదివిన మిత్రబృందం అందరూ తమ తమ వంతుగా అందరూ కలిసి 25,500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.రజిత కు ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు కుమార్తె పదవ తరగతి పూర్తికాగా పై చదువుల నిమిత్తం మిత్ర బృందం ఆదుకుంటామని చెప్పి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్ ,సింగారపు సునీల్ ,మండ విక్రం,నాగరాజు,షేక్ ఇమామ్,గొట్టే రాజేందర్, దామోదర చారి,రజిని, శిరీష ,స్వరూప, రజిత, నాగవేణి ,రమ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు..

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్పూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి కార్యక్రమం హైందవ సేన తుజాల్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి ప్రవిత శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తలారి కిరణ్ , హైందవ సేన తుజాల్పూర్ అధ్యక్షుడు అందే ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షుడు ఓర్పుల లక్ష్మణ్ సభ్యులు స్వామి ,సాయి గౌడ్, ప్రవీణ్, రాకేష్, సూర్యం యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# సలేశ్వరం లింగమయ్య జాతరకు చివరి రోజున పోటెత్తిన భక్తజనం

**- ముగిసిన సలేశ్వరం లింగమయ్య జాతర.... అధికారుల ప్రకటన**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని సలేశ్వరం జాతరకు చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు సాగిన ఈ జాతరకు తెలుగు రెండు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని అటవీశాఖ అధికారులు తెలిపారు. నల్లమల అడవుల్లోని సలేశ్వరం లింగమయ్య జాతర నేటితో ముగిసిందని అధికారికంగా ప్రకటించారు. అటవీ శాఖ అనుమతి గడువు ముగియడంతో భక్తులు పరిస్థితిని గమనించి అధికారులకు సహకరించాలని అటవీశాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. మార్గంలో ప్రయాణించేటప్పుడు భక్తులు మరియు వాహనదారులు క్రమశిక్షణతో ఉంటూ సురక్షితంగా తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. భక్తులు అధికంగా రావడంతో జాతరను తొలగించాలని కోరినా కూడా అధికారులు గడువు పోడగించలేదని స్పష్టమైనది.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి కరపత్రాలు విడుదల

**- జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచన**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. జీవితాంతం ప్రజల కోసం పోరాటం చేసి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని యువతకు సూచించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ నిర్వాహకులు శ్రీశైలం, ఆనంద్, విజయ్, శ్యామ్, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరి నారాయణ గౌడ్ నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- పార్టీని బలోపేతం చేయడానికి అన్నివేళలో అందుబాటులో ఉంటానని హామీ**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొప్పుల హరి నారాయణ గౌడ్ సుదీర్ఘకాలం గా మ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేసినందువలన వారి కష్టాన్ని గుర్తించి డిసిసి ఉపాధ్యక్షులు ఒ అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హరి నారాయణ గౌడ్ నీ నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని పార్టీ బలోపేతానికి అన్నివేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొన్న మల్లికార్జున్, ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, కాంగ్రెస్ నాయకులు పంబలి మల్లేష్, అచ్చంపేట అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భాషిత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




ఆర్మూర్ లో ని శ్రీ భాషిత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం రోజు క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ప్రా3 (యూకేజీ) మరియు ఐదవ తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి అతిథులుగా బత్నాసె తిరుమల సుమన్,( 29 వ వార్డు కౌన్సిలర్ ), అన్నారపు నాగరాజు (బొట్టు రాజు) (23 వ వార్డు కౌన్సిలర్), యాదాద్రి కవితా భాస్కర్ (3 వ వార్డు కౌన్సిలర్ )హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉపన్యాసాలు మరియు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ వేడుకలు, సంబరాలు అనేవి భారతీయ సంస్కృతి కి వెన్నుముక అని, ప్రతి సందర్భాన్ని ఒక సంబరంగా జరుపుకోవడం ఒక సనాతన ఆనవాయితీగా ఉందని, ఇలాంటి వేడుకలు చిన్నారి విద్యార్థులకు ఎంతో ఉత్సాహం, ఆనందాన్ని కలిగిస్తాయని సుందర్ తెలిపారు. అలాగే ఈ ఆనందానితో విద్యార్థులను విద్య పట్ల ఆసక్తి, శ్రద్ధగా మలచవచ్చని ఆయన తెలిపారు. గొప్ప పాఠశాల అంటేనే విద్యార్థులు ఆనందంగా రావడం అని, కష్టంగా రావడం కాదని తెలిపారు.

ఇలాంటి కార్యక్రమాల వల్ల, చిన్న వయసులోనే క్రమశిక్షణ, విద్య పట్ల ఆసక్తి మరియు సృజనాత్మకత, నిర్మాణాత్మక, విమర్శనాత్మక, పరిశోధనాత్మక మరియు ఉన్నత స్థాయి నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయోగకరమని అన్నారు. పాఠశాలకు సహకరిస్తున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడం తో పాటు, అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్రీ భాషిత పాఠశాల కు ఎవరు సాటిరారని, ఈ సంవత్సరం నుండి పాఠశాలలో పి పి అధునాతన సైన్స్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్, గోనెల హరి మాట్లాడుతూ శ్రీ భాషిత పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రతిభ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల అందిస్తున్న విద్య ఎంతో ప్రశంసనీయం అని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో నే శ్రీ భాషిత పాఠశాల ఒక గొప్ప విద్యా సంస్థగా పేరుగాంచింది. విద్య కోసం నిరంతరం కష్టపడే యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. రానున్న రోజులలో శ్రీ భాషిత పాఠశాల నూతన విద్యా ప్రమాణాలతో నిలవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి స్టేజ్ పై ప్రవేశించడం, వారి ఆట, పాటలు మరియు ఉపన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నాయి.

అనంతరం, అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను అందించడం జరిగింది. శ్రీ భాషిత స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తనిఖీ చర్యలలో భాగంగా ఫిట్నెస్ లేని సాని డంపర్లను నిలిపివేసిన డిప్యూటీ డైరెక్టర్ మైన్ సేఫ్టీ



సింగరేణి మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్-2 లో పనిచేస్తున్న విపిఆర్ దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీలో ఆదివారం జరిగిన ప్రమాద సంఘటన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ దిలీప్ కుమార్ రక్షణ తనిఖీ చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలలో లో గుర్తించిన ఫిట్నెస్ సర్టిఫికేట్ మరియు అవసరమైన అనుమతులు లేని సుమారు వందకి పైగా సానీ డంపర్లను నిలిపివేశారు. గురువారం (రెండో తేదీ ) సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తర్వాత మొత్తం వాహనాల్లో కేవలం ముప్పై ఐదు భారీ డంపర్ లకే ఫిట్నెస్ అనుమతులు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన ఫిట్నెస్ లేని వాహనాల పనులను పూర్తిగా పార్కింగ్ యార్డ్కే పరిమితం అయ్యేలా నిలిపివేశారు. ఈ ప్రమాద సంఘటన ఒక ఓబి వర్కర్ చనిపోయిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు, ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అనుక్షణం కార్మికులను సూపర్వైజర్లను అప్రమత్తం చేయాలని , వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, పని స్థలాలలో రక్షణ చర్యలు,హాల్ రోడ్స్, లైటింగ్, వాటర్ స్ప్రేయింగ్ తదితర అంశాలలో ప్రమాదాలు నివారణకు చేపట్టవలసిన రక్షణ చర్యలకు సంబంధించి తగు సూచనలతో కూడిన ఆదేశాలు ఓబి యాజమాన్యానికి జారీ చేసినట్లు తెలిసింది, అలాగే పర్యవేక్షణకు సంబంధించి సింగరేణి యాజమాన్యానికి కూడా తగు ఆదేశాలు అనగా కోల్ మైన్స్ రెగ్యులేషన్ (సిఎంఆర్ 2017) నిబంధనల ప్రకారం రక్షణ సూత్రాలు పాటించాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (యస్ యం పి) స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (యస్ ఓ పి) ప్రకారం గనిలో పనిలో గ్యారేజీలో అట్టి ఆదేశాలు అమలు చేయాలని లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

# చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బ తీయొద్దు

**- రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి..**

**- రూ.105 కోట్ల టెండర్ రద్దు తో చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోతుంది...**



ప్రభుత్వం ఏటా టెస్కో (తెలంగాణ చేనేత సహకార సంఘం) కు ఇచ్చే ఆర్డర్లను రద్దు చేయడం సమంజసం కాదని రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 2026 - 27 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు యూనిఫామ్ తయారీ కోసం టెస్కోకు ఇచ్చే రూ. 105.54 కోట్ల ఆర్డర్ను రద్దు చేయడం అంటే చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బ కొట్టడమే అని పేర్కొన్నారు. అలాగే వివిధ సంక్షేమ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను సైతం ఇవ్వకపోవడంతో చేనేత కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థులకు దుస్తులు కుట్టిచ్చే బాధ్యతను చేనేత సహకార సంఘమే చూస్తుండగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఏటా జనవరిలో వచ్చే ఆర్డర్ ఏప్రిల్ వచ్చినా రాకపోవడంతో కార్మికులు ఆదాయం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే ఆర్డర్లను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాల్లో కార్మికులకు సరైన పని లేక ఆందోళన చెందుతుండగా, ప్రభుత్వం సైతం ఇచ్చే ఆర్డర్లను విరమించుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి టెస్కోకు ఆర్డర్లు ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లను చేనేత సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక పురోగా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈరోజు గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన 34 మంది అనారోగ్య లబ్ధిదారులకు మొత్తం రూ. 10,56,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు అనారోగ్యంతో ఎవరైనా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే లక్ష్యంతో అత్యవసర సర్జరీలు కూడా రూ. 30 లక్షల వరకు పూర్తిగా ఉచితంగా చేయించే అవకాశం తన ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు

ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఎర్రా వసంతరావు,వాసం శ్రీనివాసరావు, పగడాల రాంబాబు, సర్పంచులు మోకాళ్ళ గురుమూర్తి, పగడాల రమాదేవి, గుజ్జుల శ్రీనివాసరావు, కూరం అర్జున్ రావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి!

– వినతి పత్రాన్ని అందజేసిన టీ.ఎస్.జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్
– అదిలాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక.

**ఈకాలం ఆదిలాబాద్:**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్నీ



అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నుకొబడిన జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్, ప్రధాన కార్యదర్శి మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షులు పసుపుల స్వామి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడం తోపాటు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇల్లు, ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా కోరారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భంలో అటాక్స్ కమిటీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని బరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా వెనుగంటి ప్రకాష్






**ఈకాలం, ఆదిలాబాద్**
బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా 49వ వార్డు కౌన్సిలర్ వేనగంటి ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాజీమంత్రి జోగురామన్న ఆయనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. బీ.ఆర్.ఎస్ ఫ్లోర్ లీడర్ గా ఆయనను నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు, చైర్ పర్సన్ కు లేఖ రాశారు. పట్టణ పరిధిలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు... కౌన్సిల్ లో అత్యంత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనకు తోటి కౌన్సిలర్లు అభినందనలు తెలియచేశారు. పట్టణాభివృద్ధికి గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఈ సందర్భంగా మాజీమంత్రి జోగురామన్న అన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత కౌన్సిల్ లోనూ అభివృద్ధికే బీ.ఆర్.ఎస్ కౌన్సిలర్లు పాటు పడాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించడంతో పాటు... పట్టణాభివృద్ధికి తీసుకునే కీలక నిర్ణయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్, అన్నెల వసంత్, ఆత్రం వెంకటేష్, డాక్టర్ గౌస్ , సలీమ్,అనిల్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు..

# దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

– ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఈకాలం, ఆదిలాబాద్**
తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిపోయారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ఆదిలాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



రైతుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన త్యాగం తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. వెట్టిచాకిరి నిర్మూలన, జమీందారీ వ్యతిరేక పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర అపూర్వమని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం, పేదల అభ్యున్నతి, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఈకాలం, ఆదిలాబాద్**
ఆదిలాబాద్లోని ఇష్కాన్ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందువులుగా జన్మించడం ఎంతో అదృష్టకరమని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు యుద్ధాలు, అశాంతితో బాధపడుతున్నప్పటికీ, భారతదేశం సురక్షితంగా ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్లో ప్రభూవానంద ప్రభుజీ నాయకత్వంలో ఇస్కాన్ సంస్థ ఆధ్యాత్మికతను విస్తృతంగా ప్రచారం చేస్తోందని ఆయన అభినందించారు. ప్రభుజీ తన ఉపన్యాసాల ద్వారా ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ, భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తున్నారని అన్నారు.



# హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం

– మెడికల్ జేఏసీ ఆధ్వర్యంలో 12వ రోజు నిరసన

హుజురాబాద్ లో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ఎంపీలు, మెడికల్ షాపుల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని మెడికల్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్ట్ వల్ల వాయు, జల కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.డంపింగ్ యార్డ్ కారణంగా భవిష్యత్తులో వ్యాధులు విస్తరించే అవకాశముందని, పట్టణ ప్రజల



జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# హన్మకొండ జిల్లా కాంగ్రెస్ మెడికల్ వింగ్ చైర్మన్‌గా డా.పి.శ్రవణ్ కుమార్

– డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్, మెడికల్ ఁ హెల్త్ వింగ్ హన్మకొండ జిల్లా చైర్మన్‌గా డా.పి.శ్రవణ్ కుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర చైర్మన్ డా. ఎం.రాజీవ్ ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా డా.శ్రవణ్ కుమార్ శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వైద్య విభాగం ద్వారా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,డాక్టర్లు పాల్గొన్నారు.

# చల్లా దంపతుల పెళ్లిరోజు వేడుకలు

– ప్రత్యేక పూజలు చేసిన గంట కళావతి



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ 12వ వార్డు కాంటెస్టెంట్ కౌన్సిలర్ గంట కళావతి ఆధ్వర్యంలో మహిళా నాయకులు పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతులు ఇలాగే మరెన్నో పెళ్లిరోజు వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు గుడెలి రజిత, బండి శ్రావణి, ఎండి షాహిన్, అంబీరు ఉమా, జరీనా, వడ్డేపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ పైనుంచి పడి పెయింటర్ మృతి

హౌసింగ్ బోర్డ్ కాలనీలో పెయింటింగ్ వేస్తూ జనార్ధన్ నాయక్ (40) అనే కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. స్థానికులు 108కి సమాచారం అందించగా, సిబ్బంది 30 నిమిషాల పాటు సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంతో తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.



# శుభకార్యంలో పాల్గొన్న సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు



ఝరాసంగం మండలం ఇదులపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ పటేల్ గృహము లో జరిగిన శు భకార్యం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బోపన్ పల్లి సర్పంచ్, అమృత్ ఉప సర్పంచ్ రాములు, మండల మైనార్టీ అధ్యక్షుడు షకీల్ తదితరులు హాజరయ్యారు.?ఈ సందర్భంగా వారు , శంకర్ పటేల్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంజేడు అభయారణ్యంలో జంతువుల ఫోటోలు ఆర్ట్ తీస్తున్న తోటి పాత్రికేయ మిత్రుని ఎంకరేజ్ చేసిన, నర్సంపేట రిపోర్టర్స్

వరంగల్ జిల్లా పాకాల అభయారణ్యం గూడూరు రేంజ్ డివిజన్లో గుంజేడు వద్ద అభయ అరణ్యంలో రోడ్డు ప్రక్కన ఉన్న స్థూపాలపై అడవి జంతువుల ఫోటోలను తీస్తున్న కొత్తగూడ నవ తెలంగాణ రిపోర్టర్ తాటి సుదర్శన్ గీసిన...చిరుత, దుప్పి చిత్రాల ఫోటోలు చూసి ఆయనను అభినందించిన సీనియర్ పాత్రికేయులు మన్యం వీరేందర్ రెడ్డి,కూససుదర్శన్,గూడపు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149